# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 11 జూన్, 2024 | పేజీలు : 04




వివరాలు మెయిన్‌లో

**శాంతిభద్రతలు కాపాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**

### కంఠమహేశ్వరస్వామి పండుగకు
## మంత్రి ఉత్తమ్‌ను ఆహ్వానం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీకంఠమహేశ్వర స్వామి పండుగను పట్టణంలో ఈ నెల 16న నిర్వహిస్తున్నందున సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డిని గౌడ సంఘం పెద్దలు కలిసి మంత్రి ఉత్తమ్‌ను పండుగకు రావాలని ఆహ్వానించారు.కార్యక్రమంలో బెల్లంకొండ చిన్న వెంకటేశ్వర్లుగౌడ్ తండు ఉపేందర్‌గౌడ్,సోమగాని రామ్మూర్తిగౌడ్,ఐల ప్రభాకర్‌గౌడ్, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగాని నాగన్నగౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లుగౌడ్,మాజీ కౌన్సిలర్ బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్,బెల్లంకొండ పెద్ద వెంకటేశ్వర్లుగౌడ్, బాలెబోయిన సత్యనారాయణ గౌడ్,కౌన్సిలర్‌లు కారింగుల వెంకటేశ్వర్లుగౌడ్,యరగాని గురవయ్యగౌడ్,పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనుగౌడ్, దొంతగాని వెంకటేష్‌గౌడ్,ఐల వెంకన్నగౌడ్,వల్లపుదాసు వెంకటేశ్వర్లుగౌడ్,వల్లపుదాసు సాయన్నశ్రీనుగౌడ్,వల్లపుదాసు పాండుగౌడ్, బంటు నర్సయ్యగౌడ్,బత్తిని వీరప్రసాద్‌గౌడ్,చనగాని సైదులుగౌడ్, కుక్కడపు రామకృష్ణ గౌడ్,గీత కార్మికులు,పట్టణ గౌడ యువజన సంఘం నాయుకలు పాల్గొన్నారు.

# ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ దాసరి చందన



**ప్రజాపక్షం/నల్లగొండ :** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి చందన జిల్లా అధికారులను ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికలు, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల అనంతరం తిరిగి సోమవారం ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల వద్ద నుండి వారి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు.రెండున్నర నెలల తర్వాత తిరిగి నిర్వహించిన ఈ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్‌కు పెద్దఎత్తున దరఖాస్తుదారులు వచ్చి వారి సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు, అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులను స్వీకరిస్తూ జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ కొన్ని ఫిర్యాదులకు అక్కడికక్కడే అధికారులను తన వద్దకు పిలిపించుకొని పరిష్కార మార్గం చేయగా, మరికొన్ని పరిశీలించి విచారణ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల స్థాయిలో వచ్చే దరఖాస్తులను సైతం ఇలాగే పరిష్కరించాలని, ఆ విధంగా అన్ని స్థాయిలలో అధికారులు పనిచేయాలని కోరారు. దరఖాస్తుదారులు సమర్పించిన ఫిర్యాదుల పరిష్కారం గురించి ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, పరిష్కారానికి అవకాశం ఉన్న వాటిని పరిష్కరిస్థూ, పరిష్కరించలేని వాటి సమాచారాన్ని సైతం స్పష్టంగా తెలియజేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, డిఆర్ఓ రాజ్యలక్ష్మి తో పాటు, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

**పాఠశాల పనులు వెంటనే పూర్తిచేయాలి**

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులన్నీటిని వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె తన చాంబర్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు, విద్యార్థులకు దుస్తుల పంపిణీ పై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ నెల 12న పాఠశాలలు పున ప్రారంభమవుతున్న దృష్ట్యా అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని,విద్యార్థులకు దుస్తుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల కింద అన్ని పాఠశాలల్లో తాగు నీరు, టాయిలెట్లు, ఎలక్ట్రికల్ వంటి మరమ్మతు పనులను చేపట్టడం జరిగిందని, వీటన్నిటిని ఇక జాప్యం లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,మిషన్ భగీరథ ఎస్ ఈ డి. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# తాగునీరు కలుషితం కాకుండా తగు చర్యలు





### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

**ప్రజాపక్షం/నల్లగొండ :** నిలువనీరు ఉన్నచోట దోమలు పెరగకుండా ఆయిల్ బౌల్స్, గంబుషియా చేప పిల్లల్ని వదులుతామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర వెల్లడించారు. ఋతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించి వర్షాలు పడుతున్న సందర్భంగా మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ పై పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆయా జిల్లాల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. దోమలు పెరిగే ప్రాంతాల్లో ఫాగింగ్ చేయాలని, నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకొని నీరు కలుషితం కాకుండా విష జ్వరాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. నల్లగొండ జిల్లాకు సంబంధించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని, త్రాగునీరు డ్రైనేజీ నీరుతో కలవకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, వర్షపు నీరు నిలవ ఉండకుండా చర్యలు తీసుకుంటూనే నీరు నిలువ ఉన్నచోట దోమలు పెరగకుండా నివారణ కోసం ఆయిల్ బౌల్స్, గంబూషియ చేప పిల్లలని వదులుతామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ సర్వే కొనసాగుతున్నదని, స్కూల్ పిల్లలకు మొదటి విడత యూనిఫార్మ్ పంపిణీ చేయడానికి అన్ని చర్యలు పూర్తయ్యాయని, రెండవ విడత యూనిఫామ్ కి సంబంధించి ఇప్పటికే జిల్లాకు క్లాత్ వచ్చిందని ,దానికి సంబంధించిన కుట్టు, పంపిణీ ని సైతం త్వరితగతిన పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఎ పిడి నాగిరెడ్డి, జడ్‌పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



**ప్రజాపక్షం/మోత్కూర్:** మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఈ మేరకు మోత్కూరుకు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరులో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంత్యంత వెనుక బడిన మోత్కూరు మండలం అభివృద్ధి అమడదూరంలో ఉందన్నారు. ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేక జిల్లా కేంద్రమైన భువనగిరి వెళ్లాలంటే 42 కి.మీ. వెళ్ళవలసి ఉందని తద్వారా ప్రజలు త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దకాల ఈ ప్రాంత చిరకాల రెవిన్యూ డివిజన్ అనేక సమస్యలు ముడిపడి ఉన్నాయన్నారు. ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేక పోవడం వల్ల మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజలు సుమారుగా 70 కి.మీ ప్రయాణించవల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో తాలూకా కేంద్రంగా కొనసాగిన మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసినట్లయితే మోత్కూరు ఆత్మకూరు (ఎం) గుండాల, అడ్డగూడూరు, మోటకొండూరుతో పాటు అవసరమైతే నూతనంగా ఏర్పాటు కానున్న వేములకొండ మండలాన్ని కలిపి ఏర్పాటు కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించి, రెవిన్యూ డివిజన్‌కై నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సూధగాని పాండు, పల్లె పంగ నర్సింహ్మా, రమేష్ ,రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద జోన్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పోలీసు ఉన్నతాధికారులతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న పలు ప్రమాద జోన్లను సోమవారం సాయంత్రం పరిశీలించారు. వేములపల్లి, శెట్టిపాలెం, అన్నపురెడ్డిగూడెం, ఏడు కోట్లతండా, రామచంద్రగూడెం, నందిపాడు, చిల్లాపురం, చింతపల్లి, ఈదులగూడెం, గూడూరు జంక్షన్ల అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్న జోన్స్‌ను అధికారులతో కలిసి గుర్తించి జాతీయ రహదారుల అధికారులతో కలిసి సందర్శించి ప్రమాదాలను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించాలన్నారు. వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజు, వన్, టూ టౌన్, రూరల్ సీఐలు సుధాకర్, నాగార్జున, కె.వీరబాబు, ఎస్ఐలు, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

## పోషకాహారం లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.మమత కోరారు. సోమవారం స్థానిక సాయి మందిరం హాల్‌లో జరిగిన ప్రాజెక్టు సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడిలో ప్రతి టీచర్ పిల్లల ఎత్తు, బరువు ప్రతి రోజు పరిశీలించాలని, ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ సర్వేలో గుర్తించాలన్నారు. గుర్తించిన బరువులు ఎన్ఎఫ్ హెచ్ఎస్5 డేటాతో సమానంగా ఉండాలన్నారు. లోపం ఉంటే బాలామృతం ఇవ్వాలని దాంతో పెరుగుదల లేకుంటే బాలామృతం ప్లస్ ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈనెల 11 నుంచి సర్వే సమర్థవంతంగా వంద శాతం పూర్తి చేయాలని ఐటీ డీసీ రమాదేవి కోరారు. సమావేశంలో సూపర్‌వైజర్లు రేవతి, మాధవి, రాధిక, పద్మ, లీలాకుమారి, సుశీల, నజ్మాబేగం, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, టీచర్లు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ సిబ్బందికి వేతనాలు ఇప్పించాలని కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/నాంపల్లి :** మర్రిగూడ మండల కేంద్రంలోని పిఎసిఎస్‌లో సిబ్బందికి అక్టోబర్ 2023 నుండి మే 2024 వరకు 8 నెలల నుండి ఎలాంటి జీతభత్యాలు ఇవ్వడం లేదని పిఎసిఎస్ సిబ్బంది మల్లికార్జున్ అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో 8నెలల జీతాలు ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వమని అడగగా సొసైటి సర్వీస్ బ్యాలెన్స్ అకౌంట్ యందు డబ్బులు లేవని చెబుతున్నారని అన్నారు. జీతాలు లేక రోడ్డున పడాల్సి వస్తుందని తమ పిల్లల చదువులు ఆగిపోయే పరిస్థితి దాపరించిందని తక్షణమే తమ జీతాలను బ్యాంక్ ఎస్బార్ ఖాతాల నుండి ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# బైపాస్ మార్గాన్ని మార్చాలని ధర్నా



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణం చుట్టూ నూతనంగా ఏర్పాటు చేయబోయే బైపాస్ రోడ్డు మార్గం ఎంపిక 3 నుండి 1వ మార్గంకు మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ నేషనల్ హైవే 565 బైపాస్ రోడ్డు బాధితులు సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణం చుట్టూ ఎన్‌హెచ్565 బైపాస్ వేసేందుకు మూడు మార్గాలను సర్వే చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ఎంతోమంది పేద ప్రజలు తమ ఇండ్ల నిర్మాణం కోసం పట్టణ శివారులో భూములు కొనుగోలు చేసుకోవడం ఆ ప్రాంతంలోనే నివాసముండటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బైపాస్ రోడ్డు మార్గం వేసేందుకు చేసిన సర్వేలో 1, 2 మార్గాలను వదిలి మూడవ మార్గాన్ని ఎంపిక చేయడం ద్వారా 2 వేల 730 కుటుంబాలు నష్టపోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి మూడవ మార్గం నుంచి 1వ మార్గం ద్వారా బైపాస్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసినవారిలో నిర్వాసితులు రవీందర్, లింగయ్య, సైదులు, శ్రీనివాస్, జగదీష్, శేఖర్‌రెడ్డి, యాదయ్య, తదితరులున్నారు.

## నీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ :** రానున్న వర్షాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలకు సురక్షిత త్రాగునీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో త్రాగు నీరు సరఫరా చేసే ఫిల్టర్ బెడ్‌లు, మంచినీటి సరఫరా ట్యాంక్‌లను ప్రతినిత్యం శుభ్రం చేయడంతో పాటు తగిన మోతాదులో క్లోరిన్ ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి పైపులను మురుగునీటితో కలుషితం అవ్వకుండా ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి నల్లగుంతలు పూడ్చేయడంతో పాటు పైపుల మరమ్మత్తులను వెనువెంటనే చేయాలన్నారు. నీటి పన్ను బకాయిలు వసూల్ చేయడంలో నీటి సరఫరా విభాగం సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, డిప్యూటీ డిఈ అశోక్ కుమార్, ఏఈ దిలీప్ భార్గవ్, సిబ్బంది ఉన్నారు.

## బదిలీల ప్రక్రియ సజావుగా సాగాలి



**ప్రజాపక్షం/నందికొండ :** వైద్య ఆరోగ్య శాఖలో చేపట్టనున్న బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రభు త్వ కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆసుపత్రి ప్రాంగణంలో సాధారణ బదిలీల ప్రక్రియలో వైద్య సంఘాలు, వైద్యుసంఘం నేతల ప్రమేయం లేకుండా పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టాలంటూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . పదేండ్లు గా ఆయా సంబంధిత ఆస్పత్రుల్లో తిష్టవేసిన వైద్య సిబ్బందికి స్థాన చలనం కల్పించాలని, రెండేళ్లకు మించి ఒకే చోట ఆయా ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు బదిలీల్లో అవకాశం కల్పించాలన్నారు. సాధారణ బదిలీలకు సంబంధించిన గైడ్ లైన్స్‌ను రూపొందించి, బదిలీల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో నిర్వహించే వైద్యుల పదోన్నతుల ప్రక్రియను, సాధారణ బదిలీల అనంతరం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరపాలి

**ప్రజాపక్షం/చింతపల్లి :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం (బిఆర్‌ఎస్‌వి) చింతపల్లి మండల అధ్యక్షుడు ఆరెకంటి మురళీ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో మెడికల్ చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై విద్యార్థుల్లో అనేక అనుమానాలు వెలవడుతున్నాయన్నారు. అందుకు ఆరుగురు విద్యార్థులకు బై కి బై మార్కులు రావడం, పైగా వారిది ఒకే పరీక్ష కేంద్రం కావటమే అందుకు నిదర్శనం అన్నారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పినా వారి మాటలు నిర్లక్ష్యం చేయడం ద్వారా ప్రతిభ గల వేలాది మంది విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని మురళీ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నీట్ ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రింకోర్టు జడ్జీ చేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పద్మ కుసుమాలకు ప్రతిభా పురస్కారాలు

**ప్రజాపక్షం/చిట్యాల :** ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి అధిక నిధులు కేటాయించాలని మాజీ ఎంఎల్‌సి చెరుపల్లి సీతారాములు అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో ఆదివారం రాత్రి భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో మండలంలోని పద్మశాలి విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో తాను చిట్యాల ఎంపిపిగా ఉన్న కాలంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేశానన్నారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రిటైర్డ్ జడ్జి కుకుడాల లక్ష్మణ్ మాట్లాడుతూ అన్ని సమస్యల పరిష్కారానికి మూలం విద్య యేనని అన్నారు. కృషి పట్టుదల ఉంటే మామూలు విద్యార్థులు సైతం ఉన్నత స్థాయికి ఎదగవచ్చని, దీనికి తానే ఒక ఉదాహరణ అని అన్నారు. ఫెయిల్యూర్ కు భయపడక ధైర్యంతో ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు సాగినప్పుడే లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ విభాగాధిపతిపిల్లలమర్రి రాములు మాట్లాడుతూ ఎక్కువ గంటలు శ్రమించడం ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతామన్నారు. తమ తల్లిదండ్రులు పేదరికాన్ని అనుభవిస్తూ కష్టపడి చదివించడం ద్వారానే తాము ఈ స్థాయిలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు జెల్ల మనోహర్, గంజి వెంకటేశం, మిర్యాల ప్రకాష్, జెల్ల సత్తయ్య, పున్న పాండుజీ , చిలుకూరి ప్రసాద్, శేపూరి శ్రీనివాస్, వలకీర్తి రమేష్, జిల్లా గోవర్ధన్, తడక మురళి, కుర్రే రవి, గంజి యాదగిరి, కేమ రామకిషన్, మిర్యాల గణేష్ తదితరులు అతిథులతో కలిసి ఎస్ఎస్సి, ఇంటర్, ఎంబీబీఎస్ లలో ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులను జ్ఞాపికను అందజేసి,శాలువాలతో సత్కరించారు.

## వైద్య విధాన పరిషత్‌కు ఆటానమస్ హోదా రద్దు చేసి వైద్యారోగ్యశాఖలో విలీనం చేయాలి



**ప్రజాపక్షం/దేవరకొండ:** తెలంగాణ వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని అన్ని స్థాయిలోని నర్సింగ్ ఆఫీసర్స్ నుండి నర్సింగ్ సూపరిండెంట్ వరకు అందరికి వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని, 317 జీవో ప్రకారం వచ్చిన సమస్యలు పరిష్కరించాలని, వైద్య విధాన పరిషత్‌కు ఆటనమస్ హోదా రద్దు చేసి వైద్యారోగ్య శాఖలో విలీనం చేయాలని కోరుతూ సోమవారం దేవరకొండ ప్రాంతీయ వైద్యాశాల ఎదుట నర్సులు ప్లకార్డులతో నిరసన చేపట్టారు. కొత్తగా నియమించబడిన నర్సింగ్ ఆఫీసర్ల బకాయి వేతనాలు చెల్లించాలని, సాధారణ బదిలీలు చేపట్టి సమస్యల పరిష్కారం కోసం రెండు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలో భాగంగా లంచ్ అవర్‌లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సులు కుమారి, అనిరునిషా, భాగ్యరాణి, నుర్జహాన్, విమల, పద్మావతి, అంబాదేవి, కిషన్, విజయలక్ష్మీ, జ్యోతి, లావణ్య, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి రూ.లక్ష విరాళం



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో నిర్మిస్తున్న శివాలయ నిర్మానానికి సోమవారం ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరిగౌడ్ శోభ దంపతులు రూ. 1,21,111లను విరాళంగా అందజేయడం జరిగింది. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో సహాయ సహకారాలను అందించాలని ఆలయ కమిటి సభ్యులు కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ లోని నిరుపేద కుటుంబం కమ్మంపాటి బుచ్చమ్మ భర్త బుచ్చయ్య కుంటుంబానికి సోమవారం మున్సిపాలిటీ గౌడ సంఘం ఆధ్వర్యంలో 12,500రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బీమనపల్లి శేఖర్, బొమ్మగాని క్రిష్ణయ్య, చెనగాని కిరణ్, తాందారి రవి, బొమ్మగాని కిరణ్, గణపతి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ

**ప్రజాపక్షం/డిండి:** ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆధ్వర్యంలో సోమవారం డిండి ఎడ్లగడ్డ తండా క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ ఎల్లవేళలా విద్యార్థులకు, యువతకు అందుబాటులో ఉంటుందని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాదమోని శ్రీనివాస్, మూడావత్ రవి, కృష్ణ, మల్లేష్, ఖయ్యూమ్, ఉమర్, సతీష్, పాండు, జైపాల్, సందీప్, శ్రీను, అజయ్, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మార్కెట్ చైర్మన్ పదవి బీసీలకు ఇవ్వాలి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బీసీలు అత్యధికంగా ఉన్నప్పటికీ బీసీలకు ప్రభుత్వపరంగా ఎలాంటి నామినేటెడ్ పదవులు అందకపోవడం బాధాకరమన్నారు. గత 18 సంవత్సరాలుగా మార్కెట్ చైర్మన్ పదవిని బీసీలకు అందడం లేదన్నారు. ఏ రాజకీయ పార్టీ గెలిచినప్పటికీ బీసీలపై పాలకులు చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా మార్కెట్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించి బీసీలకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో అర్లపూడి శ్రీనివాస్, చిలకల మురళియాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, హరిగౌడ్, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రేపు వాహనాల వేలం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సూర్యాపేట ఎక్సైజ్ శాఖలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను రేపు(బుధవారం) జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించనున్నట్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 22 వాహనాలకు నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనే వారు అదే రోజు ఉదయం 9 గంటల వరకు స్టేషన్‌లో ధరావతు చెల్లించాని కోరారు.

## ఎంపిఒ గోపి బదిలీ

**ప్రజాపక్షం/చివ్వెంల:** మండల ఎంపిఓగా పని చేస్తున్న టి గోపిని మేళ్ళ చెరువు మండలానికి బదిలీ చేస్తూ సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత మండల ఎంపిఓగా ఎంపిడిఓ సంతోష్ కుమార్కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయనతో పాటు మండలంలోని గుంజలూరు గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శి కె బక్కయ్యను మోతె మండలం నరసింహాపురంకు బదిలీ చేశారు.

## నేడు లక్కీ డ్రాతో విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** 2024–25 విద్యాసంవత్సరానికి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నేడు బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె లత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఉదయం 11 గంటల వరకు జిల్లా కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్‌లో హాజరు కావాలని కోరారు.

## శ్మశానవాటిక ఆక్రమణకు గురికాకుండా చూడాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాల్వపై ఉన్న శ్మశానవాటిక ఆక్రమణకు గురికాకుండా చూడాలని సుబ్బారెడ్డిగూడెం గ్రామస్థులు కోరుతున్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసి పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో కొంతమంది కాల్వ పక్కన ఉన్న రైతులు శ్మశాన వాటిక లేకుండా కబ్జా చేసుకుంటున్నారని, కబ్జా చెర నుంచి శ్మశానవాటికను కాపాడాలన్నారు. మండలంలోని తడకమల్ల గ్రామం నుంచి రాయినిపాలెం వరకు గల మూసీ కాల్వ ద్వారా అనేక మంది రైతులు తమ పంట పొలాలకు నీటిని పారించుకుంటున్నారని కాని గత కొన్ని సంవత్సరాల నుంచి కాల్వ కింద ఉన్న రైతులు మూసీ కాల్వ కట్టను జేసీబీతో అక్రమంగా కాల్వ విస్తీర్ణం తగ్గించుకుంటూ వస్తున్నారని అన్నారు. కట్టపై నుంచి గతంలో ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లు వెళ్లేవని ప్రస్తుతం దారి విస్తీర్ణం తగ్గిపోయి దారి లేకుండా పోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా అదికారులు స్పందించి సమస్యను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో మంద సైదులు, మంద శివ, నాగేశ్వర్‌రావు, ఇంద్రపల్లి గురవయ్య, ఏసయ్య, నాగయ్య, నగేష్, అభి తదితరులు పాల్గొన్నారు.



## చందుపట్ల ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని బండమీది చందుపట్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి అవినీతి అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్ళని వారికి హాజర్లు వేసి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఏప్రిల్, మే నెలలో పని చేసిన వారికి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. పే స్లిప్పులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో 200 మందికి పైగా కూలీలు పని కావాలని దరఖాస్తు చేసుకోగా వారికి పని కల్పించలేదన్నారు. గ్రామంలో లేని వారికి హాజర్లు వేయడంతో తమకు పని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు చేసిన వారికి రోజుకు రూ. 280ల చొప్పున



కూలీ ఇవ్వాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట గ్రామస్తులు ధర్నా నిర్వహించడంతో డిఆర్‌డిఎ పీడి మధుసూదన రాజు వారి వద్దకు వచ్చి రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని చెప్పడంతో శాంతించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యల్లయ్య, ఉపేందర్, సునీల్, వెంకన్న, రేణుక, సునీత, లక్ష్మి తో పాటు మరో 150 మంది ఉపాధి హామీ కులీలు పాల్గొన్నారు.

## న్యాయవాది చంద్రయ్య మృతి బాధాకరం

### మానవ హక్కుల సంఘం మాజీ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య

**ప్రజాపక్షం/మునగాల:** హైకోర్టు న్యాయవాది సుంకర చంద్రయ్య మృతి బాధాకరమని మానవ హక్కుల సంఘం మాజీ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య అన్నారు.సోమవారం మండలంలోని విజయరాఘవాపురం గ్రామంలో చంద్రయ్య దశదినకర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన పాల్గొని చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ న్యాయవాద వృత్తి పట్ల అంకితభావంతో, నీతి నిజాయితీతో పనిచేసిన గొప్ప వ్యక్తి చంద్రయ్య అన్నారు. పేదవర్గాలకు న్యాయాన్ని అందిస్తూ గొప్ప వ్యక్తిగా పేరు పొందారని కొనియాడారు. గ్రామీణ ఉద్యోగుల సమైక్య అధ్యక్ష,కార్యదర్శులు కన్నల్ శ్రీనివాసరావు, కంకణాల మదులు మాట్లాడుతూ సొంత గ్రామా



నికి సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రామీణ ఉద్యోగుల సమైక్య అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందించారని తెలిపారు. సమైక్య సభ్యులందరికి చేదోడువాదోడుగా ఉండే వ్యక్తి చంద్రయ్య అని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని, ఆ భగవంతుడు వారి ఎల్లవేళలా అండగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య సభ్యులు,సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు,చంద్రయ్య కుటుంబసభ్యులు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

**ప్రజాపక్షం/కోదాడ:** విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆధ్వర్యంలో సోమవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కోదాడలో మంత్రి నివాసంలో వినతిపత్రం అందచేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్‌లకు ఉచిత వైద్య ఆరోగ్య పథకం అమలు చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఉత్తర్వులు జారీ చేయాలని, నూతన పిఆర్‌సి అమలు చేయాలని, పెన్షనర్‌ల కమ్యుటేషన్ కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నారు. కాగా మంత్రి సానుకూలంగా స్పందించి సిఎం దృష్టికి విశ్రాంత ఉద్యోగుల సమ



స్యలు తీసుకవెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని మామీ ఇచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, నర్సయ్య, ఖలీల్ అహ్మద్, అప్పారావు,గడ్డం నరసయ్య,ఓరుగంటి సత్యనారాయణ,జార్జ్,సత్తయ్య,బసవయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి




**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెవి మంగ పిలుపునిచ్చారు.సోమవారం బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కరపత్రాలు పంపిణీ చేసి విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్య,వైద్యం ప్రభుత్వ బాధ్యత అని, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అన్నివర్గాల ప్రజలు కృషి చేయాలని కోరారు. సమాజంలో ప్రభుత్వ పాఠశాలలు నిలబడ్డప్పుడే చదువుల్లో అంతరాలు పోతాయన్నారు. ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విద్యారంగంపై తల్లిదండ్రులకు పూర్తి భరోసా కల్పించాలని కోరారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమై ఉన్నాయని తల్లిదండ్రుల్లో ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగంతోనే రాజ్యాంగపరమైన హక్కులు సమాజానికి అందుతాయన్నారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వబడులు నిలబడేందుకు సమరశీల ఉద్యమం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రాంతీయ అధ్యక్షులు వి.వెంకటరమణ, కాప్రా ఉపాధ్యక్షులు జి.వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్ ఖాజామియా, పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని నకిరేకల్ ఎంఎల్‌ఏ వేముల వీరేశం అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎంఎల్‌ఏ క్యాంప్ వద్ద టిఆర్ ఎస్ కె వి ఎస్ నుండి సుమారుగా 30 మంది నాయకులు ఐ ఎన్‌టి యు సిలో విలీనమైన సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కాండువాలు కప్పి సాధారణంగా ఎంఎల్‌ఏ ఆహ్వానించారు.

## జయశంకర్ బడిబాట కార్యక్రమం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటి పరిధిలోని ఎన్‌టిఆర్‌నగర్, చింతబండ, పోలీస్టేషన్ ప్రాంతాలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య,వసతులు,ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం,డిజిటల్ తరగతుల ద్వారా విద్యాబోధన వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో మాతంగి సైదులు,రావిరాల శౌరి, కట్ట వెంకటేశ్వర రావు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, నాగండ్ల నరసింహారావు, స్రవంతి, పిడి రవికుమార్,కృష్ణప్రసాద్,కురివెల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవులను తరలిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** బక్రీద్ పర్వదినం సందర్భంగా ఎవరైన గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యల తీసుకుంటామని నాగారం సిఐ రఘువీర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే ఆదేశాలతో గోవులను తరలించకుండా వాహనాలను తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహనాల పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 30న జాతీయ శతాధిక కవి సమ్మేళనం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈనెల 30న శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో 136వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద కవి సమ్మేళనం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 28 ప్రపంచ రికార్డులు సాధించినట్లు తెలిపారు. నెల నెలా సాహితీ క్రతువునిరంతరం సాహిత్య ప్రభంజనం అనే నినాదంతో ముందుకు వెళ్తూ ఐఎస్‌ఓ గుర్తింపు పొంది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థగా గుర్తింపు పొందినట్లు తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కవులు, కళాకారులు, రచయితలు ఏలాంటి రూసుము చెల్లించకుండా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు గుండెపురి ఉపేంద్రచారి, ప్రధాన కార్యదర్శి లింగాల కవితశ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు తూపురాణి వెంకటకృష్ణమాచార్యులు, కన్వీనర్ ఎస్‌కె హమీద్ ఖాన్, మహిళ అధ్యక్షురాలు పద్మ, జ్వాలా గిరీష్, శ్రీపాద అర్చనాదేవి, శ్రీనివాసచారి, వీరభద్రం, హాలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల వాసి,యాదాద్రి భువనగిరి జిల్లా,తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామ వాసి, నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన చింతపండు నవీన్ కుమార్,తీన్మార్ మల్లన్నను సోమవారం తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో దత్తాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హైదారాబాద్ లోని క్యూ న్యూస్ కార్యాలయంలో ఆయన్ను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దత్తాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశ్, ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకుడు ధానబోయిన మల్లేషం, పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్ జిట్ట కిషన్ యాదవ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానబోయిన నవీన్, బూత్ అధ్యక్షుడు గాజె మల్లేశం,గ్రామశాఖ ఉపాధ్యక్షుడు కోడారి పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఇటీవలే మండలంలోని గౌస్ కొండ గ్రామానికి చెందిన కొయ్యడ నర్సింహా అనే చిన్న నాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడు. మృతునికి ఇద్దరు చిన్న ఆడపిల్లలు ఉండటంతో వారి ఉజ్వల భవిష్యత్తు కోసం గ్రామస్తులు నడుంబిగించి ఆర్థిక సహాయాన్ని అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. వాకిటి జంగారెడ్డి సౌజన్యంతో మానవతా దృక్పథంతో అమ్మ వాకిటి లక్ష్మమ్మ పౌండేషన్ ద్వారా 50వేలు, పక్కీరు లావణ్య దేవేందర్ రెడ్డి రూ.25 వేలు, వంగాల లింగారెడ్డి రూ.21 వేలు, దుబ్బాక లింగస్వామి, ఐలయ్యలు చేరో రూ.20 వేలు, కందకట్ల రాజశేఖర్ రెడ్డి రూ.15 వేలు, గుర్రం శ్రీధర్ రెడ్డి రూ.10 వెలు, వాకిటి రాజిరెడ్డి, భరత్ రెడ్డి రూ.10వేలు, మరికొంతమంది మిత్రుల సహాయంతో సోమవారం మొత్తం రూ.2.35 లక్షలను బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వి.బాల్ రెడ్డి, ఎన్ శ్రీనివాస్ రెడ్డి,డి కృష్ణ, అంజయ్య, కె.సైదులు, డి.మల్లేష్, శ్రీశైలం, మహంకాళి పి.వెంకటేష్ ఎల్.మధు, శంకర్, ఎం.రజిని తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణులు సంబరాలు

**ప్రజాపక్షం/చండూరు:** భారత ప్రధానిగా నరేంద్ర మోదీ మూడవ సారి ప్రమాణస్వీకారం చేయడంతో చండూరు బిజెపి శ్రేణులు పార్టీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో చండూరులో పెద్ద ఎత్తున బాణాసంచాకాల్చి సంబరాలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ఎన్డీఎ ప్రభుత్వం మోదీ సారద్యంలోనే భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, భూతరాజు శ్రీహరి, సోమ శంకర్, దోటి కిరణ్ యాదవ్, పులకరం నాగరాజు, తోకల రవీందర్, భూతరాజు వేణు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూములను కాపాడాలని ధర్నా



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని చెరువు శిఖం భూములు కబ్జా కాకుండా కాపాడాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి అనంతరం తహసీల్దార్ లాల్ బహదూర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కందుల హనుమంతు మాట్లాడుతూ చెరువు చుట్టు హద్దురాళ్లను, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. లేనట్లయితే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కరువుతో మత్స్యకారులకు చెరువులో నీళ్లు లేక, ఉపాది కరువై బతుకు బారంగా అయిపోతుందన్నారు. కబ్జాదారుల నుంచి చెరువు శిఖం భూములను కాపాడి మత్స్య కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పిట్టల మచ్చగిరి, కందుల శ్రీను, రేపాక రాజు, బచ్చ అంజమ్మ, ఇస్తారు, యాదగిరి, రాములు, హరీష్, పద్మ, అనసూయ, కందుల లక్ష్మీ, వెంకన్న, మణికంఠ, సైదులు, మని, శ్రీకాంత్, సత్తయ్య, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు గుర్తింపు పత్రాలు అందజేయాలి




**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులను అందజేయాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని సోమవారం జరిగిన మండల సమావేశంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాలల్లో 24 గంటలు ప్రజల ఆరోగ్యమే బాధ్యతగా పెట్టుకొని నిత్యం వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై నేషనల్ మెడికల్ కౌన్సిల్, స్టేట్ మెడికల్ కౌన్సిల్ పేరిట తనిఖీలు, దాడులు చేయడాన్ని మండల సమావేశంలో ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికే పలు చోట్ల తనిఖీల పేరిట క్లినిక్‌లను సీజ్ చేయడం, కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. ఈ దాడుల వెనుక ఎవరి కుట్ర వుందో పసిగట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామీణ వైద్యులకు గుర్తింపు పత్రాలు ఇచ్చి గ్రామీణ వైద్యులకు ఆరోగ్య సంక్షేమ పథకాలల్లో భాగస్వాములమై మా వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిఎల్ నారాయణ గౌడ్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కోశాధికారి గడ్డం అశోక్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి గుర్రం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** సైబర్ మోసాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజా సంఘాల మండల కన్వీనర్ మైలారం జంగయ్య, మండల ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కో ఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్‌లు అన్నారు. సోమవారం మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కీసర ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతో నిలవాలన్నారు. ఫోన్ ద్వారా ఓటిపి, ఆధార్ నెంబర్ అడిగి ప్రజల ఖాతాల్లో ఉన్న డబ్బును దొంగలిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజనలాంటి పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడపిల్లలు భారం కావద్దని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకంలో ప్రతి ఒక్కరు ఖాతాలను ప్రారంభించాలని కోరారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను కలిగి ఉండి పొదుపు ప్రయోజనాలను పొందాలని సూచించారు. బ్యాంకులు అందించే సేవలను ప్రతి ఒక్కరు లబ్ధి చెందేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనను పెంపొందించడానికి, ఆర్థిక మోసాలను అరికట్టడానికి, ఆర్థిక మోసాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి బ్యాంకుల పట్ల అవగాహన కల్పించేందుకు ఎస్ ఎస్ టీ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఎన్జీవో ద్వారా ప్రజలకు ఉచితంగా సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి,నరసింహ,మల్లేష్,భార్గవి,లావణ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం రైతుబంధు రైతుల ఖాతాల్లో జమచేయాలి

### మాజీ ఎంఎల్ఎ రవీంద్రకుమార్



**ప్రజాపక్షం/దేవరకొండ:** వానాకాలం రైతు బంధు తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఎ రమావత్ రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం వచ్చింది, కానీ రైతులకు పంట పెట్టుబడి సహాయం గురించి కాంగ్రెస్ నోరు మెదపడం లేదు అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి అని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరారు. షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రసంగాల్లో, మ్యానిఫెస్టోలో పంట కాలానికి ముందే ప్రతి ఎకరాకు ఇస్తామని చెప్పారని ఇప్పుడు రైతులను మోసం చేయడం సరి కాదని అన్నారు. పంట ప్రారంభం అయిందని, విత్తనాలు వేస్తున్నారని రైతు భరోసా వేయడం లేదు అని తెలిపారు. కెసిఆర్ బస్సు వేసుకొని అడిగితే రైతు బంధు కొందరికి వేశారని ఆయన గుర్తు చేశారు. ప్రజా సమస్యల మీద రైతు సమస్యల మీద దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తుందని ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతులను దగా చేయడం మంచిది కాదని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**ప్రజాపక్షం/మోత్కూర్ :** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పై సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు కూరెళ్ల ఉప్పలయ్య హెచ్చరించారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల మన్ననలను పొంది అత్యధిక భారీ మెజారిటీతో గెలవడంతోపాటు ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కూడా తుంగతుర్తి నియోజకవర్గంలో గతం కంటే అత్యధిక మెజార్టీ ఓట్లను సాధించడంతో వారిపై ప్రజలకు పెరుగుతున్న ప్రేమ ఆతరాభిమానాలను చూసి ఓర్వలేని వారు దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. జాజిరెడ్డిగూడెం, వంగమర్తి నుండి ఇసుక రవాణా చేస్తున్నారనేది అవాస్తవమని, అక్కడనుండి ఇసుకను ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంటు, ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను ఇక్కడి నుండి తీసుకు వెళుతుండడం వాస్తవమని, అది తెలియని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే పై వారి ఇష్టం వచ్చిన రీతిలో అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని లేకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

## నాణ్యమైన విత్తనాలు అమ్మాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండలకేంద్రంలో ఆలేరు ఏడిఏ వెంకటేశ్వర్ రావు సోమవారం ఎరువులు మరియు విత్తనాల దుకాణాలు తనికి చేశారు. ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు అని చెప్పారు. సంచి పైన పూర్తి తేది వేయనందున వివరణ కోరి స్టాప్ సేల్ ఇచ్చారు. రూ.4,19,000 వరి విత్తనాల అమ్మకం నిలిపి వేశారు. స్టాక్ బోర్డు ప్రతి రోజు అప్డేట్ చేయాలి అని తెలిపారు. బోర్డు పైన తెలిపిన విత్తనాలు లేవు అని రైతులకు తెలిపినట్టు ఐతే సంబంధిత వ్యవసాయ అధికారికి తెలుపగలరు. ఈ కార్యక్రమంలో ఏడిఏతో పాటు మండల వ్యవసాయ అధికారి బి.అరుణ కుమారి పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లల్ని బడికి పంపించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** ఐదు సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య అన్నారు. సోమవారం ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 6 నుండి 13 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కమిటీ చైర్మన్ మారుపెల్లి జ్యోతి, కమిటీ సభ్యులు గౌసియా, జానీ, పిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృంద తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోనే విద్యను నేర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోతో పాటు వివిధ గ్రామాల్లో ఉపాధ్యాయులతో క్యాంపెనింగ్ నిర్వహించారు. ప్రతి ఒక విద్యార్థినీ ప్రభుత్వ కళాశాలకే పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు వెంకటేశ్వర్లు, రాములు, మానస, పరశురాములు, అంతయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.